www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 1 మే 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

అధికారంలోకి రాగానే..
'రాజోలి'ని పూర్తి చేస్తాం

- ఆర్థిక పరిస్థితుల వల్లే నిర్మించలేకపోయాం
- ఎన్నికల ప్రచారంలో జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-చాపాడు/మైదుకూరు/కలికిరి

గత ఎన్నికల్లో రాజోలి ఆనకట్టను నిర్మిస్తామని హామీ ఇచ్చామని అయితే కరోనా, ఇతర ఆర్థిక పరిస్థితుల కారణంగా నిర్మాణం చేపట్టలేకపోయామని వైసిపి అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు సంజాయిషీ ఇచ్చారు. మంగళవారం వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు, అన్నమయ్య జిల్లా కలికిరి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిద్ధం సభలకు హాజరై మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గ చిరకాల స్వప్నమైన రాజోలి ప్రాజెక్ట్ నిర్మించలేకపోయినందుకు బాధగా ఉందన్నారు. నాలుగేళ్ల కాలంలో సకాలంలో వర్షాలు పడడంతో సకాలంలో నీటిని విడుదల చేసి రైతులు పంటలు పండించుకునే అవకాశం ఏర్పడిందని తద్వారా రాజోలి ఆనకట్ట ప్రాముఖ్యత కనిపించలేదన్నారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావాల పరిస్థితుల కారణంగా రాజోలి ఆనకట్ట ఆవశ్యకత ప్రతి ఒక్కరికి అర్థమయిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, కరోనా ఇబ్బందులు కొన్ని చెప్పలేని కారణాలతో భూమిపూజ చేపట్టినప్పటికీ రాజోలి ఆనకట్ట నిర్మాణాన్ని ప్రారంభించలేకపోయామన్నారు. అధికారంలోకి రాగానే మొదటి ప్రాధాన్యతతో ఆనకట్టను నిర్మించి తీరుతామన్నారు. వచ్చే ఐదేళ్ల ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు కొనసాగాలంటే మళ్లీ వైసిపిని ఆదరించాలన్నారు. నారా చంద్రబాబు నాయుడు 2014లో ఇచ్చిన మేనిఫెస్టో 2లో

ఎసిబి వలలో
ట్రాన్స్‌కో ఎఇ

- రైతు వద్ద లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

ప్రజాశక్తి-మదనపల్లె

రైతు వద్ద రూ.35 వేలు లంచం తీసుకుంటూ ట్రాన్స్‌కో ఎఇ పట్టుబడ్డారు. వివరాలు.. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట మండలం చింతపల్లెకు చెందిన రైతు మధుకర్ తన తండ్రి రాజారెడ్డి, చిన్నాన్న రఘునాథరెడ్డి పేర్లతో ట్రాన్స్‌ఫార్మర్ల కోసం గత నవంబర్‌లో విద్యుత్ ఎఇ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిఒక్కో సర్వీసుకు 2లో

ట్రాన్స్‌కో ఎఇ వెంకటరత్నం

వ్యయ పరిశీలనపై
ప్రత్యేక దృష్టి

- రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం

ప్రజాశక్తి - కడప

వైఎస్ఆర్ జిల్లాలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా చేపట్టే వ్యయ పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం (రిటైర్డ్ ఐఆర్ఎస్) ఎన్నికల నిర్వహణ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజుతో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాకు కేటాయించబడిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్ భారతి కె.ఎస్, సత్యేంద్ర సింగ్ మెహరా, రాజేష్ కుమార్ మీనా, జెసి గణేష్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ఎఎస్‌పి సుధాకర్ హాజరయ్యారు. సమావేశంలో ముందుగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత కోసం జిల్లా యంత్రాంగం చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగంకు వివరించారు. జిల్లాలోని 7 నియోజక వర్గాలు, అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలతో కలిపి మొత్తం 2035 పోలింగ్ కేంద్రాలతో పాటు 22 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించామని చెప్పారు. జిల్లాలో మొత్తం 16 విభాగాలకు సంబంధించి నోడల్ అధికారులు, 7 నియోజక వర్గాలకు రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు సజావుగా జరుగుతున్నాయన్నారు. రెండు విడతల్లో పోలింగ్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించామని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. కౌంటింగ్ ప్రక్రియకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 2లో

నీనా నిగంకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్‌రామరాజు

రగిలే నిప్పు కణిక శ్రీశ్రీ
- డివైఎఫ్ఐ 3లో

35 ఏళ్లుగా అందని కడప
4,5లో

మే డే శుభాకాంక్షలు
కార్మిక సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు
మేడే శుభాకాంక్షలు... కష్టేఫలి అనే సిద్ధాంతాన్ని నమ్మిన కార్మిక
సోదరులకు మరియు సోదరీమణులకు
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
సి.రవికుమార్
సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు
అంగన్వాడీ వర్కర్స్ యూనియన్
రాజంపేట, అన్నమయ్య జిల్లా.

మే డే శుభాకాంక్షలు
"సూర్యకాంతి ప్రగతికి అవసరం.
కార్మికుని భద్రత అవసరం"
ప్రపంచకార్మికులా ఏకమవుదాం!
కార్మిక చట్టాలను సాధించుదాం!
కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి...
పోరాడి సాధించిన రోజు ప్రపంచ కార్మిక దినోత్సవం.
ఈ సందర్భంగా కార్మికులకు, కర్షకులకు ఇవే మా
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

జి.వెంకటసుబ్బారెడ్డి
(G.V.S.R.) మేనేజింగ్ డైరెక్టర్
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బిల్డింగ్ మెటీరియల్స్
రాయచోటి రింగు రోడ్డు, కడప.
9866431638, 9553165030.
మా వద్ద అన్ని రకముల కంకర, ఇసుక, డ్రస్ట్ సప్లై చేయబడును.

ప్రజాశక్తి

ఎన్నికల వ్యయ పరిశీలనపై ..

(మొదటిపేజీ తరువాయి) ఏర్పాట్లు చేసుకున్నామని ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఎంసిసి, వ్యయ పర్యవేక్షణ, సమాచార సాంకేతికత, ఈవీఎంల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ ల నిర్వహణ, ఎంసిఎంసి తదితర అంశాలకు నోడల్ ఆఫీసర్లను కేటాయించామని వారికి వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఎన్నికలలో పోటీ చేయబోయే ప్రతి ఒక్క అభ్యర్థికి సమాన అవకాశాలు ఉండాలన్నారు. గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి తదితర బృందాల నిఘా ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు బాగున్నాయని వీటిని ఇలాగే కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లాలో జరిగే ఎన్నికలకు విశేషమైన ప్రాముఖ్యం ఉందన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా చేపట్టే వ్యయ పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సజావుగా పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. కాగా జిల్లాలో ఎన్నికల సన్నద్ధత సంతృప్తికరంగా ఉందని, ఎన్నికలకు కేటాయించిన సిబ్బంది పనితీరు ఉత్సాహకరంగా, ఇదే సన్నద్ధతను ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కొనసాగించి ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎక్స్‌పెండెచర్ కమిటీ సభ్యులు ఆనంద్ నాయక్, నాగరాజ రావు, వెంకటేశ్వర్లు, 16 విభాగాలకు చెందిన నోడల్ అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ పరిశీలన

కలెక్టరేట్‌లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు పరిశీలించారు. కంట్రోల్ రూమ్‌లోని అన్ని విభాగాల సిబ్బంది నిర్వహిస్తున్న విధులను వారు తనిఖీ చేశారు. కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలికిరి సభలో మాట్లాడుతున్న జగన్

అధికారంలోకి రాగానే..

(మొదటిపేజీ తరువాయి) హామీలపై తీవ్ర విమర్శలు చేశాడు. చంద్రబాబును నమ్మితే కొండ శిలువ నోట్లో తలపెట్టినట్లేనని తెలిపారు. 2014లో ఆయన ఇచ్చిన హామీలతో పొదుపు సంఘాలు రైతులను నట్టేట ముంచాడని చెప్పారు. రూ.27,615 కోట్ల రైతు రుణమాఫీ చేస్తానని, రూ.1425 కోట్ల పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేస్తామని చెప్పి మోసం చేసింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. రుణ మాఫీ, సున్నావడ్డీ, బంగారు రుణాలు, పొదుపు సంఘాలతో పాటు ఆంధ్ర ప్రజలు అందరినీ మోసం చేసి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజల నోట్లు మట్టి కొట్టాడని విమర్శించారు. ఇప్పుడేమో సూపర్ సిక్స్ హామీలు అంటూ మరో మోసానికి తెర లేపుతున్నాడని, చంద్రబాబు మాటలను ప్రజలు ఎవరు విశ్వసించరన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న నేను ఇచ్చిన మాట తప్పకుండా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి చేయూత, కాపు నేస్తం, ఇబిసి నేస్తం, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి వంటి పథకాలు ప్రజలకు వద్దకు చేర్చి మహిళా సాధికారతకు పెద్దపేట వేశానని తెలిపారు. కార్యక్రమంలో కడప ఎంపీ, మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థులు అవినాష్‌రెడ్డి, శెట్టిపల్లె రఘురామిరెడ్డిని, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ మదీనా దస్తగిరి, జడ్‌పిటిసి గోవిందరెడ్డి, చాపాడు ఎంపిపి లక్షుమయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. కలికిరిలో రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, పుంగనూరు, పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప, మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, శ్రీకాంత్‌రెడ్డి, నల్లారి తిమ్మారెడ్డి, సహకార బ్యాంకు చైర్మన్ శ్రీకరై రెడ్డి, కలికిరి ఎంపిపి వేంపల్లి నూర్జహాన్ పాల్గొన్నారు.

ఎసిబి వలలో..

(మొదటిపేజీ తరువాయి) రూ.23,300 చొప్పున రూ. 46,600 చలానా డిసెంబర్‌లో తీశారు. దరఖాస్తు చేసుకున్నా మంజూరు కాకపోవడంతో ఇటీవల రైతు మధుకర్‌రెడ్డి ట్రాన్స్‌కో ఎఇ వెంకటరత్నంను సంప్రదించారు. అందుకు ఆయన రూ.35 వేలు ఇస్తే మంజూరు చేస్తానని చెప్పడంతో రైతు ఎసిబిని సంప్రదించారు. మంగళవారం ఎఇ వెంకటరత్నం మధుకర్‌నుంచి రూ. 35 వేలు తీసుకుంటూ ఉండగా అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

రగిలే నిప్పుకణిక శ్రీశ్రీ : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

నిత్యం రగిలే నిప్పు కణిక శ్రీశ్రీ రచనలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ తెలిపారు. శ్రీశ్రీ జయంతిని పురస్కరించుకుని పాత బస్టాండులోని డివైఎఫ్ఐ కార్యాలయంలో శ్రీశ్రీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ శ్రీశ్రీ రచనలు ఉత్తేజ భరితంగా సమాజానికి అనునిత్యంగా ఉంటా యన్నారు. శ్రామిక వర్గానికి దగ్గరగా ఆయన రచనలు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా యువతను కదిలించే విధంగా కవిత్వాలు ఉంటాయన్నారు. అందుకే ఆయన్ను విప్లవ కవి అని కూడా అంటుంటారని చెప్పారు. ఆయన రచనలలో మైలురాయి అయిన మహాప్రస్థానం చరగని ముద్ర అన్నారు. పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్ళు తప్ప అనే మాటలు రచనలలో తూటాల లెక్క ఉండేవి అన్నారు. ఆయనను ప్రతి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు, పాలకులు యువతకు ఇచ్చిన హామీలు మరిచాయన్నారు. నిరుద్యోగం పెరిగిపోతుందని, ఉద్యోగాల కల్పనలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కడప ఉక్కు పరిశ్రమ కోసం యువత, డివైఎఫ్ఐ పోరాటాలలో కలసి రావాలని, హక్కుల సాధన కోసం పోరాటమే మార్గం అన్నారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు విజయ్, ఉదయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

శ్రీశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో 'అన్నమాచార్య' విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులకు మెగా చెక్‌ను అందజేస్తున్న అతిథులు

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

స్థానిక అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు బెంగళూరులోని ఎంవిజె ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయస్థాయి ఎక్స్‌పోలో అన్నమాచార్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా మంగళవారం రూ. 3 వేల నగదును భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ డాక్టర్ ఎస్ సోమనాథ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు ఎక్స్‌పోలో దేశం నలుమూల నుంచి వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 150 ప్రాజెక్టులను ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రదర్శించి వివరించారని తెలిపారు. అందులో కడప అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పూజిత, పహద్ ఇంతియాజ్, ఆలీ, సుశాంత్ సింగ్ అనే విద్యార్థులు కళాశాల సివిల్ ఇంజనీరింగ్ అధిపతి చందన ఆధ్వర్యంలో 'డెవలప్‌మెంట్ ఆఫ్ సెల్ఫ్ క్లీనింగ్ సిమెంట్ మోటార్ మెయింటెనెన్స్ ఆఫ్ బిల్డింగ్ అండ్ ఎన్విరాన్‌మెంట్ పొల్యూషన్' అనే అంశంపై రూపొందించిన జాతీయస్థాయిలో మొదటి బహుమతిని సాధించిందని తెలిపారు. జాతీయస్థాయిలో ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా బహుమతి అందుకోవడం పట్ల కళాశాల చైర్మన్ చొప్ప గంగిరెడ్డితో పాటు ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డితో పాటు అధ్యాపకులు, ఆధ్యాత్మికత సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

నేడు ఎన్నికల భారతం పుస్తకావిష్కరణ

కడప అర్బన్ : మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం ఎన్నికల భారతం పుస్తక ఆవిష్కరణ చేస్తున్నట్టు కడప జిల్లా అభ్యుదయ రచయితల సంఘం(అరసం) జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని హోటల్ గ్రాండ్ ఇన్‌లో సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా అరసం అధ్యక్షులు ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి అధ్యక్షత వహిస్తారని, ఇంటాక్ కడప జిల్లా కన్వీనర్ చిన్నపరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. అరసం కడప జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సిద్ధమూర్తి రాజగోపాల్ రెడ్డి, సూర్య ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ప్రభాకర్, ఇంటాక్ సభ్యులు ఎస్.ఎం.డి. బాషా హాజరవుతారని పేర్కొన్నారు. యువతరం కదిలి వచ్చి ఓటు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలన్నారు.

డిగ్రీ పరీక్షల్లో 8 మంది డీబార్

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న సెమిస్టర్ పరీక్షలను విసి ఆచార్య చింతా సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం వైవీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్. ఈశ్వర్‌రెడ్డితో కలిసి బ్రహ్మంగారిమఠం, పుల్లారెడ్డిపేట డిగ్రీ కళాశాలను తనిఖీ చేశారు. కాపీలు రాస్తున్న నలుగురు విద్యార్థులను డిబార్ చేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కచ్చితంగా కల్పించాలన్నారు. పరీక్షల్లో లోటుపాట్లకు తావిస్తే కళాశాలలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా అబ్జర్వర్లు, హైపవర్ కమిటీ సభ్యులు తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 8 మంది విద్యార్థులు డిబార్ అయ్యారని తెలిపారు.

'ముద్రగడకు మతిభ్రమించింది'

ప్రజాశక్తి -కడప అర్బన్

పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలిస్తే పేరు మార్చుకుంటానని చెప్పడంతో ముద్రగడకు మతిభ్రమించినట్లు స్పష్టమవుతుందని, పవన్ ను ఓడించే సత్తా ఉంటే ఆయనే పోటీ చేయాల్సిందని, పవన్ గెలిస్తే పేరు మార్చుకుంటాను అనడం ముమ్మాటికి కుల ద్రోహమేనని, జగన్ మెప్పుకోసం కులం పేరు ప్రస్తావిస్తే బలిజల ఆగ్రహానికి ముద్రగడ పద్మనాభం గురికాక తప్పదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి. హరి ప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం హరిటవర్స్‌లో టిడిపి బలిజ నేతలు గోపిశెట్టి నాగరాజు, గంధం ప్రసాద్, చిట్టెం రామచంద్రయ్య, నరసింహాలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాదరణ ఉన్న నాయకుడికి ఊరితో పని ఉండదని, ఎక్కడి నుంచైనా పోటీ చేసి గెలవగలరు అనే సంగతి ముద్రగడ చరిత్ర నెమరు వేసుకోవాలన్నారు. రాజకీయ స్వార్థం కోసం పద్మనాభ రెడ్డిగా పేరు మార్చుకుంటానని చెప్పి కాపు, బలిజలపై ఆయనకు అభిప్రాయం తేట తెల్లమైందన్నారు. దీంతో బలిజలు, రెడ్ల మధ్య చిచ్చుపెట్టి కుట్రకు పాల్పడి ప్యాకేజీ కోసం ఆరాటపడుతున్నట్టు స్పష్టమవుతుందన్నారు. జగన్, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వేసే చిల్లర కోసం రాజకీయాలు చేయడం ముద్రగడకు పరిపాటిగా మారిందన్నారు. ముద్రగడను కాపు, బలిజ నేతగా ఎవరు భావించడం లేదని పేర్కొన్నారు. మరోసారి నోరు జారితే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

తాగునీటి కష్టాలు తీర్చాలి

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా మంగళవారం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అన్వర్ అక్కల్‌రెడ్డి పల్లె పంచాయతీ పరిధిలోని ఎస్‌టి కాలనీని సందర్శించారు. అక్కడ ఉన్న పరిస్థితులను చూసి మండిపడ్డారు. పంచాయతీ పరిధిలో ఎస్‌టి కాలనీలో మూడు నెలల నుంచి మంచినీటి సదుపాయం లేక అవస్థలు పడుతున్న గిరిపుత్రులను చూసి ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి, టిడిపి ప్రభుత్వాలు దొందు దొందేనని , పరిపాలనలో విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజా సంక్షేమంలో పూర్తిగా వెనకబడిపోయాయని, కేవలం కొన్ని వర్గాల వారికే న్యాయం జరిగే విధంగా వారి పరిపాలన సాగిందని పేర్కొన్నారు. మూడు నెలల నుంచి నీరు లేక అవస్థలు పడుతున్న గిరిపుత్రులపై మీకు కనికరం లేదా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే ఇక్కడ ఉన్న గిరి పుత్రులకు నీటి సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రతి పేదవారికి సంక్షేమ ఫలాలు అందేలా, కనీస మౌలిక సదుపాయాలు అందేలా చేస్తుందని, కాబట్టి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన ప్రజల ను కోరారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు పిడుగు మస్తాన్, కేశవ, వీరయ్య , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీ సెట్-2కె24కు సర్వం సిద్ధం

కడప అర్బన్ : నగర శివారులోని కెఎస్ఆర్ఎం , కెఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల వారు సంయుక్తంగా మే 1 నుంచి 3 వరకు రెండు విడతల్లో ఆన్‌లైన్‌లో కేజీసెట్-2కె24 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్ ఎస్.మూర్తి తెలిపారు. మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్ష ఎపి ఎంసెట్ తరహాలో ఉన్నత ప్రమాణాలతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సీమలోని వివిధ జిల్లాల నుంచి పరీక్షకు 5, 500 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకు న్నారని పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా కేజీసెట్-2కె24 రిజిస్ట్రేషన్ చేసుకోని వారు స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా పరీక్షకు హజరు కావచ్చునని సెట్ కన్వీనర్ టి.కిషోర్ కుమార్ తెలిపారు. ఆవకాశాన్ని విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని పేర్కొన్నారు. రోజుకు రెండు విడతల్లో ఉదయం పది గంటలకు, మధ్యాహ్నం రెండు గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని తెలిపారు. సమావేశంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి. నాగేశ్వర ప్రసాద్, కెఎల్ఎం మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.వి రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
"సూర్యకాంతి ప్రగతికి అవసరం. కార్మికుని భద్రత అవసరం"
ప్రపంచకార్మికులా ఏకమవుదాం! కార్మిక చట్టాలను సాధించుదాం! కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి... పోరాడి సాధించిన రోజు ప్రపంచ కార్మిక దినోత్సవం. ఈ సందర్భంగా కార్మికులకు, కర్షకులకు ఇవే మా ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
రామాంజులు (చిన్న)
పీలేరు,
అన్నమయ్య జిల్లా.

హోరాహోరీగా ప్రచారాలు

వైసిపి పాలనకు చరమగీతం పాడాలి : 'మండిపల్లి'

ప్రజాశక్తి-రామాపురం వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారక నాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని గువ్వల చెరువు, కసిరెడ్డిగారిపల్లి పంచాయతీలలో మంగళవారం గ్రామ నాయ కులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వైసిపి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. మద్యపాననిషేధం చేస్తామని చెప్పి, వాడవాడలా ఏరులై పారించిందని ఆరోపిం చారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. వైసిపి మాజీ ఎంపిటిసి ధర్మయ్య ఆధ్వర్యంలో 40 కుటుంబాలు టిడిపి చేరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజంపేటను అభివృద్ధి చేస్తా : 'సుగవాసి'

రాజంపేట: మండలంలోని సోమవరం పంచాయతీలో పుత్తవాండ్లపల్లి, మాలపల్లి, దండువారిపల్లి, వెలచర్ల, వండ్లపల్లి, వడ్డేపల్లి, కంపల్లి, దండు దళితవాడల్లో మంగళవారం టిడిపి రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం , తమ్ముడు సుగ వాసి ప్రసాద్‌బాబు ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు, చాన్‌బాషా, తాటికుంట్ల శ్రీధర్‌రెడ్డి, రెడ్డప్పరెడ్డి, వై.సురేంద్ర రెడ్డి, బసిరెడ్డి, జయరాంరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నాగసుబ్బయ్య పాల్గొన్నారు.

టిడిపికి ఇవే చివరి ఎన్నికలు : నిస్సార్

నిమ్మనపల్లె :సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న చంద్రబాబు నాయుడుకి ఇవే చివరి ఎన్నికలు కావాలని మదనపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ అన్నారు. మంగళవారం మండల కన్వీనర్ సదాశివరెడ్డి, వెంగంవారిపల్లె సర్పంచు జి.శ్రీవాణి నవీన్, సామకోటివారిపల్లె సర్పంచ్ మహదేవ రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో వెంగంవారిపల్లె పంచాయతీలోని వెంగంవారిపల్లె, సఖిబండవారిపల్లె, బాలినాయన పల్లె, సామకోటవారి పల్లె పంచాయతీలోని సామకోటవారి పల్లె, ఎర్రంవారిపల్లెలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ నరేష కుమార్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేయగలిగిందే చెబుతాడని, చెప్పింది తప్పకుండా అమలు అన్నారు. టిడిపి ప్రకటిస్తున్న హామీలు అమలు చేయడం సాధ్యం కాదన్నారు. కేవలం ప్రజలను మేనిఫెస్టో ద్వారా మోసగించి ఓట్లు దన్నుకోవాలని చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి నరసిహులు, వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఆర్ఐ రమణారెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు సుబ్రమణ్యం, ఉషారాణి, పాల్గొన్నారు.

వైసిపిని ఆదరించండి

వీరబల్లి : మండలంలోని మట్లి పంచాయతీలో మాజీ ఎంపిపి విజయభాస్కర్ రెడ్డి, యువనాయకుడు మదన్‌రెడ్డి, ఎంపిపి రాజేందర్‌నాథ్‌రెడ్డి, గాలివీటి వీరనాగిరెడ్డిల ఆధ్వర్యంలో రాజంపేట అసెంబ్లీ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిలు ఎన్నికల ప్రచారం చేపట్టారు. మాజీ ఎంపిపి నాగభూషణం, సింగిల్ విండో ప్రెసిడెంట్ సాధు రామంజుల్ రెడ్డి, బండి రమణయ్య ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసిపిలో చేరారు. రాష్ట్ర బిసిసెల్ అధ్యక్షులు నాగభూషణం, సింగల్ విండో ప్రెసిడెంట్ రామాంజులరెడ్డి, సర్పంచ్‌లు నాగిరెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, ఎంపిటిసి పురుషోత్తంరెడ్డి, రమణయ్య, నాయకులు పాల్గొన్నారు.

కలసికట్టుగా పనిచేద్దాం

పుల్లంపేట : జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త ఎల్లటూరు శ్రీనివాసరాజు సూచనల మేరకు మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో పుల్లంపేట మండల ప్రజా ప్రతి నిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రంధా లయ చైర్మన్ నూకల రమేష్‌బాబు ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రైల్వేకోడూరు టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి సోదరుడు ముక్కా మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కాటబత్తిన నరసమ్మ, మాజీ ఎంపిపి మాజీ సర్పంచ్, రొంపిచర్ల మురళి మాజీ సర్పంచ్ రెడ్డిపల్లె కోనేరెడ్డి జయరామ కృష్ణారెడ్డి, సర్పంచ్ అనంతంపల్లి, నూకల వెంకటేష్ పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని రెడ్డిపల్లిపేట, టి.కమ్మపల్లి గ్రామాలలో మంగళవారం రైల్వే కోడూర్ టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానంద రెడ్డి కోడలు ముక్కా శిరీష రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటిక ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ మేనిఫెస్టో పై ఓటర్లకు అవగాహన కల్పించారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో బాలిక మృతి

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ఆర్‌టిసి బస్సు ఢీ 11 ఏళ్ల బాలిక మృతి చెందిన సంఘటన రాయచోటి పట్ట ణంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు. చిన్న మండ్యం మండలం సద్దల గుట్టపల్లికి చెందిన భానుప్రియ(11) అనే బాలిక తన తండ్రితో కలిసి రాయచోటి పట్ట ణానికి వచ్చారని తెలిపారు. ఠాణపరిధిలో బైక్‌పై నిల్చున్న బాలికను ఆర్‌టిసి బస్సు ఢీ కొట్టిందని తెలిపారు. ఈ ప్రమాదంలో బాలిక సంఘటన స్థలంలోనే మృతి చెందిందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వాహనాల ధ్వంసం కేసులో ఏడుగురు అరెస్టు

ప్రజాశక్తి-పీలేరు

బిసివై పార్టీ ప్రచార వాహనాల ధ్వంసం కేసులో ఏడుగురిని అరెస్టు చేసినట్లు రాయచోటి డిఎస్‌పి సయ్యద్ మహబూబ్ బాషా తెలిపారు. మంగళవారం స్థానిక సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ సోమ వారం పీలేరు-మదనపల్లి జాతీయ రహ దారిలోని వేపులబైలు పంచాయితీ, జంగంపల్లి వద్ద బిసివై పార్టీ ప్రచార రథాల ధ్వంసం చేసిన ఘటనలో ఏడుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనలో రెండు వాహనాలు ధ్వంసం కాగా, మరో రెండు వాహనాలు దగ్ధం అయ్యాయని తెలిపారు. పీలేరు ఎంపిడిఒ, ఎంసిసి టీం లీడర్ ఉపేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ప్రాథమిక సమా చారం మేరకు ఏడుగురు నిందితులను అదు పులోకి తీసుకుని విచారించగా వారందరూ వైసిపి సానుభూతిపరులని తేలిందన్నారు. ఈ దాడుల్లో మరి కొంత మంది ఉన్నట్లు తెలిసిందని, వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని అన్నారు. అరెస్టు అయిన వారిలో సురేష్ కుమార్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, దీపు, ఖలీల్, మధు, సాయి, వెంకటరమణ ఉన్నారని చెప్పారు.

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
"సూర్యకాంతి ప్రగతికి అవసరం. కార్మికుని భద్రత అవసరం" ప్రపంచకార్మికులా ఏకమవుదాం! కార్మిక చట్టాలను సాధించుదాం! కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి... పోరాడి సాధించిన రోజు ప్రపంచ కార్మిక దినోత్సవం. కార్మికులకు, కర్షకులకు ఇవే మా ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం (MGNREGS) ఉపాది హామి సిబ్బంది, లక్కిరెడ్డిపల్లి.

"మే" డే శుభాకాంక్షలు
కార్మిక సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు మేడే శుభాకాంక్షలు... కష్టేఫలి అనే సిద్ధాంతాన్ని నమ్మిన కార్మిక సోదరులకు మరియు సోదరీమణులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
సి.సుబ్బారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎఐబిడిపిఎ
కళ్యా సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎఐబిడిపిఎ
బి.వి.సుబ్బయ్య జిల్లా కోశాధికారి, ఎఐబిడిపిఎ
ఆల్‌ఇండియా బిఎస్ఎన్ఎల్/డిఓటి పెన్షనర్స్ అసోసియేషన్
ఆకుల సుబ్బారావు జిల్లా కార్యదర్శి బిఎస్ఎన్ఎల్ ఈయు
జె.ఎల్.పంతులు జిల్లా కోశాధికారి బిఎస్ఎన్ఎల్ ఈయు
బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్

కార్మికులకు మేడే శుభాకాంక్షలు
కార్మిక సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు మేడే శుభాకాంక్షలు... కష్టేఫలి అనే సిద్ధాంతాన్ని నమ్మిన కార్మిక సోదరులకు మరియు సోదరీమణులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
శ్రమ నీ ఆయుధం అయితే... విజయం నీ బానిస అవుతుంది...
ప్రజాశక్తి అభిమాని
జమ్మలమడుగు

కార్మికులకు మేడే శుభాకాంక్షలు
కార్మిక సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు మేడే శుభాకాంక్షలు... కష్టేఫలి అనే సిద్ధాంతాన్ని నమ్మిన కార్మిక సోదరులకు మరియు సోదరీమణులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
జె.సుకుమారి ప్రాజెక్టు అధ్యక్షురాలు, లక్కిరెడ్డిపల్లి
కె.శారద, సెక్టారు లీడరు, లక్కిరెడ్డిపల్లి
ఎల్.రుక్మిణి, శిరీష, సెక్టారు లీడర్లు, మద్దిరేవుల
నాగమణి, చాందమ్మ, సెక్టారు లీడర్లు, కోనంపేట

మేడే శుభాకాంక్షలు
ఎండనక, వాన అనక, పగలనక, రాత్రనక చెమటను చిందించి, కండలు కరిగించి కష్టపడి పనిచేసే శ్రామిక సోదరులకు, టూవీలర్స్ మెకానిక్స్‌కు అంతర్జాతీయ శ్రామిక దినోత్సవం శుభాకాంక్షలు

జావీద్ అలి
టు వీలర్ మెకానిక్, క్రాస్ రోడ్డు, కలికిరి

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
"సూర్యకాంతి ప్రగతికి అవసరం. కార్మికుని భద్రత అవసరం" ప్రపంచకార్మికులా ఏకమవుదాం! కార్మిక చట్టాలను సాధించుదాం! కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి... పోరాడి సాధించిన రోజు ప్రపంచ కార్మిక దినోత్సవం. ఈ సందర్భంగా కార్మికులకు, కర్షకులకు ఇవే మా ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
కమలాపురం.

మహిళను ఓటు వేయాలని కోరుతున్న అంజాద్‌బాషా

ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం వైసిపి

- కడప ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప

ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని, ఈనెల 13న నిర్వహించబోయే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 3వ డివిజన్ కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో రామాంజనేయ పురం, ఎస్‌సి కాలనీ, సాయంత్రం 18వ డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌వి డిగ్రీ కళాశాల, తారకరామ నగర్ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్. అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, రాష్ట్ర చైర్మన్లు, డైరెక్టర్లు,నాయకులు, మండల అధ్యక్షులు, జిల్లా, నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఎండల హోరు.. ప్రచారాల జోరు...

ప్రజాశక్తి జమ్మలమడుగు రూరల్

భగ భగ మంటూ ఎండలు ఒకవైపు ఠారెత్తిస్తోన్నాయి. మరో వైపు వివిధ పార్టీల నేతలు ప్రచారంలో హోరెత్తిస్తున్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఈ నెల మొదటి నుంచే ఎండలు దంచివేస్తున్నాయి. మే నెలలో వైశాఖ మాసంలో మరింత ఎండలు వుండే అవకాశం ఉంది. ఉదయం ఎనిమిది నుంచే సూర్యుడు నిప్పుల కుంపటిలా వస్తూ పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విశ్వ రూపం చూపిస్తున్నారు. ఇప్పటికే జమ్మలమడుగులో 43 నుంచి 45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు వీస్తున్నాయి. ఇంత ఎండల్లో సైతం ఎన్నికల ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. అధికార దాహంతో ఎండలను సైతం లెక్క చేయక ఉదయం నుంచి రాత్రి 8 వరకు ప్రచారంలో నేతలు మునిగిపోయారు. ఉన్న 11 రోజులు కష్టపడితే అదృష్టం కలిసొచ్చి, ఓటర్లు ఆశీర్వదిస్తే వచ్చే ఐదేళ్లు ఎమ్మెల్యే పదవి హోదాలో ఉండవచ్చని నిద్రాహారాలు మాని కిందిస్థాయి నేతలను, కార్యకర్తలను పరుగులు పెట్టిస్తున్నారు. జమ్మలమడుగు నియోజ కవర్గంలో మే 13 పోలింగ్ కోసం జమ్మలమడుగు ఎమ్మెల్యే సీటు కోసం మొత్తం 15 మంది బరిలో ఉన్నారు. అందులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆది నారాయణరెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డి, స్వతంత్ర అభ్యర్థి అల్లె ప్రభావతి ముమ్మరంగా ప్రచారం సాగిస్తున్నారు. మిగిలిన వారు ఎలాంటి ప్రచారాలు చేయలేదు. జమ్మలమడుగులోని 2 లక్షల 42 వేల ఓట్లల్లో ఏ పార్టీ అభ్యర్థి ఈ ఎండలను జయించి, ఓటర్ల మన్ననలను పొంది గెలుస్తారో చూడాలి మరి. అయితే పలువురు మేధావులు ఎండలకు తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రచారంలో పాల్గొనాలని సూచిస్తున్నారు.



35 ఏళ్లుగా అందని కడప

- 1989 నుంచి వైఎస్ కుటుంబానిదే ఆధిపత్యం
- ఎంపీ స్థానం గెలుపు కోసం టిడిపి ఆరాటం
- భూపేష్‌రెడ్డి రాకతోనైనా దక్కేనా!







35 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి అందని ద్రాక్షలా ఊరిస్తున్న కడప పార్లమెంటు స్థానం చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి(భూపేష్‌రెడ్డి) రాకతోనైనా దక్కేనా అంటూ ఆ పార్టీ శ్రేణులు ఆశగా ఎదురుచూస్తున్నారు. 1989 నుంచి 2019 వరకు పది పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ వరుసగా ఏడు సార్లు జయకేతనం ఎగరవేసింది. ఆ తర్వాత కాంగ్రెస్ నుంచి డివిపోయిన జగన్ ఆధ్వర్యంలోని వైసిపి మూడు సార్లు విజయం సాధించింది. పది సార్లు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున నాలుగు సార్లు డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గెలుపొందడం విశేషం. ఆ తర్వాత రెండు మార్లు వై.ఎస్.వివేకానందరెడ్డి, ఒక సారి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి విజయం సాధించారు. వైసిపి మూడు సార్లు విజయం సాధిస్తే ఒక సారి జగన్, రెండు సార్లు ఆయన సోదరుడు అవినాష్‌రెడ్డి విజయం సాధించారు. 1952లో కడప పార్లమెంటు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి పరిశీలిస్తే ఇక్కడి ప్రజలు ఎక్కువగా కాంగ్రెస్‌కే పట్టం కట్టారు. తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత 1984లో డిఎన్‌రెడ్డి మినహా తరువాత ఎప్పుడూ ఆ పార్టీ నుంచి ఎవరూ గెలుపొందలేదు. 35 సంవత్సరాలుగా వైఎస్ కుటుంబం కడప పార్లమెంట్ నుంచి గెలుస్తూ వస్తోంది. 1989 ఎన్నికల్లో 1,66,752 ఓట్ల మెజార్టీతో తన ప్రత్యర్థి డాక్టర్ ఎం.వి.రమణారెడ్డిపై గెలుపొందిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆ తర్వాత వెనుతిరిగి చూడలేదు. 1991లో సి.రామచంద్రయ్య (టిడిపి)పై 4,22,790 ఓట్లతో గెలుపొందారు. అప్పట్లో ఇది రికార్డు మెజార్టీ కావడం విశేషం. అనంతరం 1996లో జిల్లా రాజకీయాల్లో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో తెలుగుదేశం అభ్యర్థిగా కందుల రాజ మోహన్‌రెడ్డిపై కేవలం 5445 ఓట్లతో వైఎస్ గట్టెక్కారు. వైఎస్ రాజకీయ చరిత్రలో ఇంత తక్కువ మెజార్టీ రావడం ఇదే ప్రథమం. అప్పట్లో కందుల రాజమోహన్‌రెడ్డి విజయం సాధించారనే ప్రచారం కూడా జరిగింది. 1998, 99 సంవత్సరంలో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా కందుల రాజ మోహన్‌రెడ్డి రంగంలోకి దిగారు. 1998 ఎన్నికల్లో 53,881 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన వైఎస్, 99 ఎన్నికల్లో తన తమ్ముడు వివేకాను పోటీలో దింపారు. ఆయన కూడా 26,597 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ విధంగా కడప పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌కే వరుసగా పట్టం కడుతుండడంతో తెలుగుదేశం అధిష్టానం ఈ స్థానంపై ఆశలు వదులుకుంది. ఇప్పటికి టిడిపి తరపున మూడు సార్లు ఓటమి చవిచూసిన కందుల రాజమోహన్‌రెడ్డి సైతం 2004లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేయడానికి విముఖత చూపారు. టిడిపికి అభ్యర్థి కరువయ్యారు. గెలవకపోయినా కనీసం పోటీ చేసైనా పరువు దక్కించుకోవాలని భావించిన తెలుగుదేశం అభ్యర్థి కోసం అన్వేషణ సాగించింది. అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో ఉన్న మైసూరారెడ్డి తాను పార్లమెంట్‌కు పోటీ చేస్తానని అధిష్టానంను అడిగారు. ఈ ప్రతిపాదనకు వైఎస్ ససేమిరా అనడంతో అలకభూనిన మైసూరా అప్పట్లో తెలుగుదేశంలో చేరారు. తెలుగుదేశం తరపున కడప పార్లమెంటుకు బరిలో దిగారు. అప్పటి వరకు తమకు అందకుండా ఊరిస్తున్న కడప పార్లమెంటు స్థానం ఈ సారైనా దక్కకపోతుందా అని ఎదురుచూశారు. 2004లో జరిగిన ఎన్నికల్లో వై.ఎస్.వివే కానందరెడ్డి 1,29,744 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిపాలైన మైసూరారెడ్డిని తెలుగుదేశం రాజ్యసభకు పంపింది. 2009లో ముఖ్యమంత్రిగా రాజశేఖర్‌రెడ్డి తన తనయుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని ఎన్నికల బరిలో దించారు. జగన్‌కు పోటీగా పాళెం శ్రీకాంత్‌రెడ్డిని తెలుగుదేశం బరిలో నిలిపింది. అప్పట్లో ఆయన వైఎస్ కుటుంబ ప్రాబల్యానికి గండిపడేందుకు విదేశీ ప్రతినిధులను జిల్లాకు రప్పించి ఎన్నికల పోలింగ్ ఎలా జరుగుతుందనే దానిపై సర్వేలు నిర్వహించారు. ముఖ్యంగా పులివెందుల వంటి ప్రాంతాల్లో సిసి కెమెరాల కనుసన్నల్లో పోలింగ్ జరిగేలా పావులు కదిపారు. ఆ ఎన్నికల్లో శ్రీకాంత్‌రెడ్డి 1,78,846 ఓట్లతో ఓడిపోయారు. తొలి సారిగా కాంగ్రెస్ పార్టీ నుంచి జగన్ పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. ఆ తర్వాత కాంగ్రెస్‌తో విభేదించిన జగన్ సొంతంగా వైసిపి పార్టీని స్థాపించారు. ఆ తర్వాత 2011లో జరిగిన ఎన్నికల్లో జగన్ అప్పట్లో ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న డాక్టర్ డిఎల్. రవీంద్రారెడ్డిపై 5,45,671 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇది దేశ చరిత్రలోనే అత్యధిక మెజార్టీల్లో ఒకటిగా నమోదైంది. ఈ ఎన్నికల్లో డిఎల్‌కు డిపాజిట్లు గల్లంతయ్యాయి. 2014లో జరిగిన ఎన్నికల్లో వైసిపి తరపున జగన్ సోదరుడు వైఎస్.అవినాష్‌రెడ్డి పోటీ చేశారు. టిడిపి నుంచి ఆర్.శ్రీనివాసులరెడ్డి బరిలో నిలిచారు. శ్రీనివాసులరెడ్డిపై అవినాష్‌రెడ్డి 1,90,328 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో ఆ నాడు మార్కెటింగ్ శాఖా మంత్రిగా ఉన్న ఆది నారాయణరెడ్డి టిడిపి తరపున, అవినాష్‌రెడ్డి వైసిపి తరపున బరిలో నిలిచారు. అవినాష్‌రెడ్డి రెండో సారి ఎంపీగా ఆదిపై 3,77,153 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తాజా సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి తరపున పోటీలో ఉన్న అవినాష్‌రెడ్డిని చదిపిరాళ్ల భూపేష్‌సుబ్బరామిరెడ్డిపై ఏ మేరకు ముందుకు దూసుకుపోతారనేది వేచిచూడాల్సిందే. 35 సంవత్సరాలుగా కడప స్థానంపై కన్నేసిన తెలుగుదేశానికి ఆది రాకతోనైనా దక్కేనా అని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ సారి కాంగ్రెస్ నుంచి వైఎస్.షర్మిల బరిలో ఉండటంతో రాజకీయం ఆసక్తికరంగా మారింది.

ప్రజాశక్తి - కడప డెస్క్

1952 నుంచి కడప లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల వివరాలు

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	సమీప ప్రత్యర్థి	పార్టీ	మెజార్టీ
1952	ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి	సిపిఐ	పి.బసిరెడ్డి	కాంగ్రెస్	18467
1957	వి.ఆర్.రెడ్డి	కాంగ్రెస్	ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి	సిపిఐ	6256
1962	ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి	సిపిఐ	వి.ఆర్.రెడ్డి	కాంగ్రెస్	20867
1967	ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి	సిపిఐ	కె.రామసుబ్బమ్మ	కాంగ్రెస్	37719
1971	ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి	సిపిఐ	వి.ఆర్.రెడ్డి	ఎన్‌సిఒ	93614
1977	కందుల ఓబులరెడ్డి	కాంగ్రెస్	వి.రామిరెడ్డి	బిఎల్‌డి	7562
1980	కందుల ఓబులరెడ్డి	కాంగ్రెస్(ఐ)	పి.వి.ఎస్.మూర్తి	జనతా	50546
1984	డి.ఎన్.రెడ్డి	టిడిపి	కందుల ఓబులరెడ్డి	కాంగ్రెస్	54308
1989	వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి	కాంగ్రెస్	ఎం.వి.రమణారెడ్డి	టిడిపి	166752
1991	వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి	కాంగ్రెస్	సి.రామచంద్రయ్య	టిడిపి	422790
1996	వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి	కాంగ్రెస్	కందుల రాజమోహన్‌రెడ్డి	టిడిపి	5445
1998	వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి	కాంగ్రెస్	కందుల రాజమోహన్‌రెడ్డి	టిడిపి	53881
1999	వై.ఎస్.వివేకానందరెడ్డి	కాంగ్రెస్	కందుల రాజమోహన్‌రెడ్డి	టిడిపి	26597
2004	వై.ఎస్.వివేకానందరెడ్డి	కాంగ్రెస్	ఎం.వి.మైసూరారెడ్డి	టిడిపి	129744
2009	వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి	కాంగ్రెస్	పాళెం శ్రీకాంత్‌రెడ్డి	టిడిపి	178846
2011	వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి	వైసిపి	డిఎల్.రవీంద్రారెడ్డి	కాంగ్రెస్	545671
2014	వై.ఎస్.అవినాష్‌రెడ్డి	వైసిపి	ఆర్.శ్రీనివాసులరెడ్డి	టిడిపి	190323
2019	వైఎస్.అవినాష్‌రెడ్డి	వైసిపి	ఆది నారాయణరెడ్డి	టిడిపి	377153

పేదలకు రూ.5 లక్షలతో ప్రమాద బీమా : మాధవి

ప్రజాశక్తి- కడప అర్బన్

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని 50వ డివిజన్ సాయిపేట(బాబా ప్లాట్స్) నుంచి టిడిపి కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి మంగళవారం ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు సొంత ఖర్చుతో రూ.5 లక్షల ప్రమాద బీమా ఎమ్మెల్యే గెలిచిన వెంటనే అమలు చేస్తానని పేర్కొన్నారు. అనుకోకుండా జరిగే ప్రమాదాల వల్ల, ఇంటి వద్ద మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా బీమా ఆదుకుంటుందని తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చంద్రబాబు, నవీన్, రాజు, సుబ్బయ్య, సుధాకర్, వెంకటేష్, రవి, రాజు, శ్రీధర్, యువరాజ్, అంజనమ్మ, చిరంజీవి, కోలా రాంసుబ్బాయ్, కొస సునీల్, మధ్యలి శివకుమార్, కిషోర్, తుంగ రమణయ్య రవిశంకర్‌రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కడప టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మాధవి

ప్రచారం నిర్వహిస్తున్న అఫ్జల్‌ఖాన్

కడప అభివృద్ధికి బాటలు వేద్దాం

- కడప కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి అఫ్జల్‌ఖాన్

ప్రజాశక్తి - కడప

కడప అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్ ఖాన్ ఎన్నికల ప్రచారం జోరుగా, హుషారుగా సాగుతుంది. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కడప నగరంలోని వైవి స్ట్రీట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేద్దాం, కడప అభివృద్ధికి బాటలు వేద్దాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 10 ఏళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తుందన్నారు. కడప నియోజకవర్గ సమగ్రాభివృద్దే లక్ష్యంగా, పేద, బడుగు, బలహీన మైనారిటీ వర్గాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను పనిచేస్తానన్నారు. అనంతరం ప్రతి ఒక్కరి దగరికి వెళ్ళి ఆప్యాయంగా పలకరించి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మైనార్టీ సోదరులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ జిల్లా, నగర అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పథకాలు అద్భుతం

- సయ్యద్ గౌస్‌పీర్

ప్రజాశక్తి-కడప అర్బన్

నగరంలోని రవీంద్రనగర్ పుర వీధులలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సయ్యద్ గౌస్‌పీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలు జరిగేలా, అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న పథకాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ఇటువంటి గొప్ప పథకాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ షర్మిలా, కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా అఫ్జల్ ఖాన్‌కు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించి మంచి పాలన కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



బిజెపి, వైసిపి రాహుకేతువులు

- పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కేంద్రం లోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు రాహుకేతువులని పిసిసి మీడియా ఛైర్మన్ ఎన్. తులసిరెడ్డి అన్నారు. మంగళ వారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల భారత్‌గా మార్చిందన్నారు. దేశాన్ని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని విమర్శించారు. వంట గ్యాస్, పెట్రోలు, డీజిల్, ఎరువుల ధరలు సామాన్యులు, రైతులకు అందుబాటులో లేవన్నారు. మోడీ పాలనలో గతంలో ఎన్నడూలేని స్థాయిలో నిరుద్యోగం పెరిగి పోయిందన్నారు. మోడీ పాలనలో అంతర్జాతీయ మార్కెట్లోలో ముడి చమురు ధర బ్యారెల్ రూ.30 నుండి రూ.60 డాలర్లు ఉన్నప్పటికీ దేశంలో లీటర్ల డీజిల్ రూ.100, పెట్రోలు రూ.112 ఉండడం శోచనీయమన్నారు. బిజెపి పాలనలో అచ్చేదిన్‌కు బదులు చచ్చేదిన్ వచ్చిందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఎపికి తీరని ద్రోహం చేసిందని పేర్కొన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. సిఎం జగన్‌రెడ్డి ఎపిని రుణాంధ్రప్రదేశ్‌గా మార్చేశారన్నారు. అమ్మఒడి నాన్న బుడ్డికి చాలడం లేదని విమర్శించారు. నవరత్నాలు నకిలీ రత్నాల్లా మారిపోయాయని తెలిపారు. జగన్ రెడ్డికి మాట తప్పడం మడమ తప్పడం దినచర్యగా మారిందని విమర్శించారు. జగన్ పాలనలో రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. మోటర్లుకు మీటర్ల బిగించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తుందని చెప్పారు. వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.500కే ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఎడాదికి రూ.లక్ష ఆర్థికసాయం చేస్తుందని తులసిరెడ్డి వివరించారు. ఎపికి ప్రత్యేకహోదా కల్పించడంతోపాటు విభజన హామీలన్నీ తీర్చనున్నట్లు తెలిపారు. రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహాలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ఇస్తారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

'పుట్టా' సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక

టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని గుంత చియ్యపాడు, టిఒ పల్లె గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు మంగళవారం పలువురు మైదుకూరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపిలో చేరారు. లక్కిరెడ్డి జ్ఞానేశ్వర్‌రెడ్డి, ధనిరెడ్డి శివారెడ్డి, తప్పెట ఓబాయపల్లె పంచాయతీ రేపల్లెకు చెందిన టంగుటూరు బాబయ్య, జమ లయ్య, కంభంపాటి అంజయ్య, వేమిరెడ్డి విగ్నేశ్వర్‌రెడ్డి చేరారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిపి డి.గురివి రెడ్డి, నాయకులు రామకృష్ణ, రాజా, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలోకి జడ్‌పిటిసి ఉమాదేవి

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు వైసిపి జడ్‌పిటిసి బడుగు ఉమాదేవి ఎన్‌డిఎ కూటమిలో చేరారు. బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చదిపిరాళ్ల రాజేష్‌రెడ్డి సమక్షంలో మంగళవారం ఉమాదేవి నివాసంలో ఆమెతోపాటు బడుగు సురేష్, బడుగు నరసింహులు, బడుగు రాజా, పామిడి శివ నరసింహుడు, పామిడి వరప్రసాద్, పామిడి ఓబయ్య, పామిడి లక్ష్మి నరసింహుడు, పామిడి నరసింహా, ఎరుకల గంగన్న, ఓబులు ఎన్‌డిఎ కూటమిలో చేరారు. డాక్టర్ రాజేష్‌రెడ్డి వారికి కూటమి కండువాలు కప్పి ఆహ్వానించారు.

పజా సంక్షేమానికి కృషి : అల్లె ప్రభావతి

ముద్దనూరు : జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని, మీ ఆడబిడ్డగా ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని వైసిపి రెబల్ అభ్యర్థి అల్లె ప్రభావతి ప్రజలను కోరారు. మండలంలోని ముద్దనూరు, రాజుల గురువాయపల్లె, పెనికలపాడు గ్రామాల్లో మంగళవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జమ్మలమడుగు ఎమ్మెల్యేగా పోటీలో నిలిచానని, ప్రజలు ఆదరించాలని కోరారు.

సంక్షేమ ప్రభుత్వానికి ఓటు వేయండి

చక్రాయపేట :

పార్టీలు, కులాలకు అతీతంగా అందజేస్తున్న సంక్షేమ ప్రభుత్వానికి ఓటు వేయాలని వైసిపి మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి కోరారు. మంగళవారం చిలేకాం పల్లె పంచాయతీలోని వడ్డేపల్లి, దళితవాడ, తొట్టికాడపల్లె గ్రామాల్లో వైఎస్ కొండారెడ్డితోపాటు ఆయన కుమారుడు వైఎస్ రాహుల్ రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. మాజీ ఎంపిపి చదివే రుక్మాంగదరెడ్డి, మాజీ విఆర్ఒ యోగేశ్వర్‌రెడ్డి, దేశాయ్ ఆదిరెడ్డి, శివారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

కార్యక్రమంలో జడ్పిటిసి శివప్రసాద్‌రెడ్డి, ఎంపిపి మాధవి బాలకృష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, మండలంలోని వైఎస్ఆర్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాయలసీమ అభివృద్ధి

జమ్మలమడుగు రూరల్ :

రాయలసీమ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని టెక్కాయ చేను, ఎస్పీజీ కోటర్స్, మండల పరిధిలోని అంబవరం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత రాయలసీమ కోసం పనిచేసిన ముఖ్యమంత్రి లేరన్నారు. విభజనలో రాయల సీమకు ప్రత్యేకప్యాకేజీ ఇస్తామని చెప్పి బిజెపి అధికారంలోకి వచ్చాక హామీలను తుంగలో తొక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అధికారంలోకి వస్తే విభజన చట్టంలో ఉన్న అన్ని అంశాలను అమలు చేస్తామని నాయకులు హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి తనను ఎమ్మెల్యేగా, షర్మిలను ఎంపీగా హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి, మర్రి ప్రకాశం పాల్గొన్నారు.

Format C-1

(For Candidate to publish in news Papers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate	:	**Nallari Kishan Kumar Reddy, S/o. Late Amaranadha Reddy, H.NO.3-4, Nagiripalle, H/o.Pathegada, Kalikiri Mandal, Annamayya District.**
Name of political party	:	**Telugu Desam Party**
Name of Election	:	**Andhra Pradesh Legislative Assembly Elections(APLA)- 2024**
Name of Constituency	:	**163 - Pileru**

I, **Nallari Kishan Kumar Reddy, S/o.Late Amaranadha Redd**y (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.NO.	Name of court	Case No. and date	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	Not applicable since charge sheet not filed	Crime NO.79/2023 Mudivedu P.S., Annamayya District.	Under Investigation and Charge sheet not yet filed	Under Section 120-B, 147, 148, 153, 307, 115, 109, 323, 324, 506 r/w.149 IPC
2	Not applicable since charge sheet not filed	Crime NO.74/2023 Mudivedu P.S., Annamayya District.	Under Investigation and Charge sheet not yet filed	Under Section 307, 341, 352, 336, 506 IPC and Section 25(1-B)a Arms Act.
3	Not applicable since charge sheet not filed	Crime NO.72/2023, Piler P.S., Annamayya District	Under Investigation and Charge sheet not yet filed	Under Section 188 of IPC and Section 9 (B) (1) b Explosive Act.
4	Not applicable since charge sheet not filed	Crime NO.71/2023 Piler P.S., Annamayya District	Under Investigation and Charge sheet not yet filed	Under Section 188, 171-H of IPC
5	Not applicable since charge sheet not filed	Crime NO.539/2021, Piler P.S. Annamayya District.	Under Investigation and Charge sheet not yet filed	Under Section 143, 188, 341, 269, 270, r/w.149 of IPC, Sec. 3,4 of EDA Act.
6	Not applicable since charge sheet not filed	Crime NO.210/2020 Kalikiri P.S., Annamayya District.	Action was dropped by police	Under Section 151 of C.R.P.C.
7	Not applicable since charge sheet not filed	Crime NO.310/2020 Mudivedu P.S., Annamayya District.	Under Investigation and Charge sheet not yet filed	Under Section 151 C.R.P.C.

(B) Details about cases of conviction for criminal offences

S.NO.	Name of court & date (s) of order (s)	Description of Offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Not applicable since there was no conviction or pendency of any cases in any court taking cognizance of crimes	Not Applicable	Not Applicable

Sd/- NALLARI KISHAN KUMAR REDDY
163-Pileru Assembly Constituency

రేపటి నుంచి యోగా బ్యాచ్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

స్థానిక పటేల్ రోడ్డులోని మిత్ర యోగా సెంటర్‌లో 30 రోజుల పాటు నిర్వహించబడే యోగా శిక్షణ కొత్త బ్యాచ్ ఈనెల 2 నుంచి ప్రారంభిస్తున్నట్లు యోగా నిపుణులు డాక్టర్ రంగనాథరెడ్డి, డాక్టర్ కల్పన ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. శిక్షణలో రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి, అధిక బిపి, డయాబెటిస్, ఒబేసిటీ వంటి దీర్ఘకాలిక సమస్యల నివారణకు, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుకోవడానికి అవసరమైన యోగాసనాలు, ప్రాణాయామం, సూర్యనమస్కారాలు, షట్ క్రియలు, ధ్యానం వంటి యోగ ప్రక్రియలను శాస్త్రీయంగా సాధన చేయిస్తామని పేర్కొన్నారు. శిక్షణ ఉదయం 5.45 గంటల నుంచి 7.00 గంటల వరకు మొదటి బ్యాచ్, ఉదయం 8.30 గంటల నుంచి 10 గంటల వరకు మహిళలకు రెండో బ్యాచ్ ఉంటుందని తెలిపారు. వివరాలకు 98488 61206, 70132 38986లలో సంప్రదించాలన్నారు.

ప్రచారంలో పాల్గొనడంపై విచారణ

సింహాద్రిపురం : మండలంలోని నిడివెలగల సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అవుట్సోర్సింగ్ ఉద్యోగి ముళ్ళ మహమ్మద్‌పై ఎంపీడీవో సల్మాన్ రాజ్ విచారణ చేపట్టారు. ఆ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ వైసిపి ఎన్నికల ప్రచారంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగి పాల్గొనడంపై ఫిర్యాదు రావడంతో విచారిస్తున్నామన్నారు. నివేదికను ఎన్నికల కమిషన్ అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

అందరికీ ఆదర్శనీయులు శ్రీశ్రీ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పట్టణంలోని జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో మంగళవారం శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) జయంతి సందర్భంగా జెవివి జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ రాజు, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేష్ ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కుదిరితే పరిగెత్తు.. లేకపోతే నడువు.. అదీ చేతకాకపోతే పాకుతూ పో అంతేకానీ ఒకే చోట కదలకుండా ఉండిపోకు వంటి శ్రీశ్రీ మాటలు స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రజలు పాల్గొనడానికి చాలా ఉపయోగపడ్డాయన్నారు. నేటికీ కూడా విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలకు శ్రీశ్రీ మాటలు చాలా వరకు తమ జీవితంలో ముందు సాగిపోవడానికి ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు. **నందలూరు :**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ పి.నీలవేణి మాట్లాడుతూ శ్రీరంగం శ్రీనివాస రావు విప్లవానికి, అభ్యుదయానికి చిరునామాగా తరతరాలకి నిలిచి వుండే చైతన్య శక్తి అని కొని యాడారు. తెలుగులో ఆ మహా కవి స్ఫూర్తి దాయక ప్రస్థానం ఆ చంద్రార్కం కొనసాగి ఎప్పటికప్పుడు జాగృతి కలిగిస్తుందని అన్నారు. మంటలతో మాట్లాడించి, రక్తంతో రాగాలాపన చేయించి, తరతరాలకి చెరగని, తరగని చిరునామాగా నిలిచిన నిత్య చైతన్య మూర్తి శ్రీశ్రీ అని కొనియాడారు. విద్యార్థులు, పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న నాయకులు

'కార్మికుల హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వాలు'

ప్రజాశక్తి - బద్వేలు

కార్మిక, కర్షక ఐక్యత వర్ధిల్లాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన 'మేడే' కార్యాచరణ సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం ప్రతిన బూని నినదించే రోజు మేడే అన్నారు. ప్రస్తుతం కార్మిక వర్గం పోరాడి సాధిం చుకున్న హక్కులను పాలకులు కాలరాస్తూ బడా పెట్టుబడి దారు లకు సంపదనంతా దోచి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగం నిర్వీర్యం చేస్తున్నారని చెప్పారు.. ప్రపంచ వ్యాప్తంగా మితవాద శక్తులు, మతోన్మాదులు చెల రేగుతున్నారని వాపోయారు. గత 2023 మార్చి బడ్జెట్ సందర్భంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంపన్నులుపై వేసిన పన్నును 30 నుండి 22 శాతానికి తగ్గించిందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలైన 10 ఏళ్ల ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రాజధాని నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టుకు నిధులు వంటి హామీలను ప్రభుత్వం అటకెక్కిం చిం దన్నారు. ప్రస్తుతం భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న మతో న్మాదుల ఉచ్చు నుండి భారతదేశాన్ని కాపాడు కోవాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో మున్సిపల్ నాయకులు శివకుమార్, హరి, శ్యామ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.చిన్ని, నాయకులు నాగార్జున అంజి, హమాలీ నాయకులు తిరుపతయ్య, బిల్డింగ్ నాయకులు రాజగోపాల్ బాలస్వామి శ్రామిక మహిళానాయకులు అనంతమ్మ మోక్షమ్మ, మస్తాన్ బి, బాలమ్మ, కమల్‌బీ, కైరున్‌బీ, వృత్తిదారుల. నాయకులు సుబ్బరాయుడు, సుబ్బకృష్ణ, చెప్పలి సుబ్బరాయుడు, ఆటో యూనియన్ నాయ కులు నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అసోసియేషన్ సభ్యులు

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మాక్స్, బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా బుధవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు టు వీలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యు.అయూబ్ హుస్సేన్, ప్రోమాక్స్ ఇంజిన్ ఆయిల్ డీలర్ రాజేంద్ర తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కార్మికులు, కర్షకులకు ముందస్తు మే డే శుభాకాంక్షలు తెలిపారు. మైదుకూరు రోడ్డు ఎస్పీజీ చర్చ్ ఆవరణలోని క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. దాతలు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ముందుగా వసంతపేటలోని బుసెట్టి కల్యాణ మండపం నుండి ర్యాలీ బయల్దేరి ఆర్టీసీ బస్టాండ్ వరకు రక్తదాన అవగాహన ర్యాలీ ఉంటుందన్నారు. సమావేశంలో చంద్ర, శివ, రమణ, బాబు పాల్గొన్నారు.

మేనిఫెస్టో ప్రజారంజక పాలనకు నిదర్శనం

జమ్మలమడుగు రూరల్ : తెలుగుదేశం, జనసేన బిజెపి మేనిఫెస్టో ప్రజారంజక పాలనకు నిదర్శనమని జమ్మలమడుగు జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం మూడు పార్టీలు కలిసి మేనిఫెస్టో విడుదల చేశాయన్నారు.

NOTICE

Order 21 Rule 54(A)

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, PILER

OEP NO.69 OF 2015

O.S.NO.41 OF 2009

Y.Madan Mohan Reddy.

...Petitioner/Decree Holder

Vs

M.V.Prakash (died) and 3 others.

...Respondents/Judgment Debtor

NOTICE TO J.DR.NO.3&4

3. M.Mrudulatha, D/o late M.V.Prakash,
4. M.Bhavya, D/o late M.V.Prakash,

3&4 All are r/at R.S.Road, Kalikiri Town, Post & Mandal, Annamayya District.

Whereas you have failed to satisfy a decree passed against you on the SCJ Court, Piler, in OS No.41/2009 in favour of D.Hr. It is ordered that you the said J.Drs be and hereby are prohibited and restrained untill the further order of the court from transferring of Charging the property specified in the scheduled hereunder unnexed by sale, gift or therwise and that a persons and that they are hereby prohibited from recieving the same by purchase, gift or otherwise. It is also ordered that you should attend Court on the 03.05.2024 to take notice of the date fix for setting the terms of the proclamation of sale.

//By Order of the Court//

SCHEDULE

Annamayya District- Kalikiri sub-District- Kalikiri town & Mandal, Kalikiri gram panchayath, house bearing No.4-141,4-142,4-143 with in the following boundaries.

East: Chanchuramaiah house and Sandu dari, West: Rathnamma House, South: Prabhakar House, North: Chenchuramaiah Compound.

2. House bearing No.4-144, 4-145 within the following boundaries:

East: Sampathy Swamy house, West: Chenchuramaiah house and Sandu dari, North: Mangal Gopal and Others houses, South: C.V.Reddy house,

3. House bearing No.4-20 within the following boundaries.

East: R.S.Road, West: Road, North:Chenchu ramaiah House, South: Grandhalayam

4. Vacant site in S.No.479/3, 479/5, 479/2 extent of Ac.0.74 cents, near Yellamma Temple with in the following boundaries. The share of the D.Hr.1/24th Share.

East: Kalikiri Cheruvu, West: Muvvalavari Sathram and house, North: Muvvalavari Sathram and house, South: Nallavaripalli.

K.SUDHAKAR REDDY
B.A., B.L.,
P. JAGAN MOHAN REDDY
B.A., B.L.,
Advocates, PILER.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, రాజంపేట

I.A.No. 163/2023 in O.S.No.115/2007

యం.యస్.నాయుడు డైడ్ హిజ్ LRs. యం సుశీలమ్మ & ఇతరులు, అందరూ హిందూ, నివాసం నూనెవారిపల్లి, రాజంపేట, అన్నమయ్య జిల్లా.

...పిటిషనర్/ప్లెయింటిఫ్

వర్సెస్

18.మద్దిపట్ల సంకీర్త్
19.మడ్డిపట్ల సుకీర్థ్
తండ్రి లేట్ యం.వి.రమణ, నూనెవారిపల్లి, రాజంపేట, అన్నమయ్య జిల్లా.

R-18,R-19/D-18,D-19

పై తెలిపిన వాదులు, మిమ్మలని పార్టీలుగా చేర్చమని కోరుచూ పైకోర్టులో పై దావా దాఖలు చేసి యున్నారు. మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న ఎడల 02.05.2024 తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గానీ,వకీలు ద్వారా గానీ హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట మీ పరోక్షమందు తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
మూరి గోవర్ధన్ రెడ్డి
అడ్వకేట్,
రాజంపేట

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, రాజంపేట

I.A.No.164/2023 in O.S.No.115/2007

యం.యస్.నాయుడు డైడ్ హిజ్ LRs.యం సుశీలమ్మ, & ఇతరులు, అందరూ హిందూ, నివాసం నూనెవారిపల్లి, రాజంపేట, అన్నమయ్య జిల్లా.

...పిటిషనర్/ప్లెయింటిఫ్

వర్సెస్

18.మద్దిపట్ల సంకీర్త్
19.మడ్డిపట్ల సుకీర్థ్, తండ్రి లేట్ యం.వి.రమణ, నూనెవారిపల్లి, రాజంపేట, అన్నమయ్య జిల్లా.

R-18,R-19/D-18,D-19

పై తెలిపిన వాదులు, మిమ్మలని పార్టీలుగా చేర్చమని కోరుచూ పైకోర్టులో పై దావా దాఖలు చేసి యున్నారు మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న ఎడల 02.05.2024 తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గానీ,వకీలు ద్వారా గానీ హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట మీ పరోక్షమందు తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
మూరి గోవర్ధన్ రెడ్డి
అడ్వకేట్,
రాజంపేట

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, రాజంపేట

E.P No 46/2016 in O.S 85/2014

శిద్దా శివారెడ్డి తండ్రి రామకృష్ణారెడ్డి, యెర్రిపాపయగారిపల్లి గ్రామం, పాటూరు పోస్ట్, నందలూరు మండలం, అన్నమయ్య జిల్లా. **...పిటిషనర్**

వర్సెస్

మాచుపల్లి కృష్ణమూర్తి తండ్రి లేట్ సుబ్బన్న ,రిటైర్డ్ రైల్వే గ్రేడ్ 1 పాయింట్స్ మెన్, నివాసం 3/63-1, అరవపల్లి గ్రామం, నందలూరు మండలం, అన్నమయ్య జిల్లా.

...రెస్పాండెంట్ నెంబర్ 1(JDr No.1)

సేల్ నోటీసు

పిటిషనర్, రెస్పాండెంట్ నెం 1 అయిన నీ మీద E.P షెడ్యూల్ దాఖలా ఆస్తిని వేలం వేయమని కోరుచూ E.P దాఖలు చేసియున్నారు. సదరు E.P.లో రెస్పాండెంట్‌కు నోటీసులు పంపిననూ తీసుకోలేదు. కావున రెస్పాండెంట్ నెం.1(J.Dr no.1) 02.05.2024 తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మనవి చేసుకోనంతట మీ పరోక్షమందు తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
ఏ.వి.సుబ్రమణ్యం,
పిటిషనర్ పరం అడ్వకేట్,
నందలూరు, సెల్: 9440129650

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, రాజంపేట

I.A.No.165/2023 in O.S.No.115/2007

యం.యస్.నాయుడు డైడ్ హిజ్ LRs. యం సుశీలమ్మ & ఇతరులు, అందరూ హిందూ, నివాసం నూనెవారిపల్లి, రాజంపేట, అన్నమయ్య జిల్లా.

...పిటిషనర్/ప్లెయింటిఫ్

వర్సెస్

18. మద్దిపట్ల సంకీర్త్
19. మడ్డిపట్ల సుకీర్థ్...తండ్రి లేట్ యం వి రమణ, నూనెవారిపల్లి, రాజంపేట, అన్నమయ్య జిల్లా...

R-18,R-19/D-18,D-19

పై తెలిపిన వాదులు, మిమ్మలని పార్టీలుగా చేర్చమని కోరుచూ పైకోర్టులో పై దావా దాఖలు చేసి యున్నారు మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న ఎడల 02.05.2024 తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గానీ,వకీలు ద్వారా గానీ హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట మీ పరోక్షమందు తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
మూరి గోవర్ధన్ రెడ్డి
అడ్వకేట్,
రాజంపేట

పిలిస్తే పలికే నాయకుడు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి

- టిడిపి వైఎస్ఆర్ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్

ప్రజాశక్తి - కడప అర్బన్

పిలిస్తే పలికే నాయకులు కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి అని టిడిపి కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూరు అక్బర్ పేర్కొన్నారు. మంగళవారం పాత బస్టాండ్ లోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి విద్యా వంతుడు, ప్రజలు ముఖ్యంగా యువత, మహిళలు, రైతులు,కార్మికులు బాధలను అర్థం చేసుకునే నాయకుడు అని తెలిపారు. 20 సంవత్సరాల నుంచి మన ప్రజలతో కలిసి మెలిసి తిరుగుతున్న వ్యక్తి అన్నారు. కమలాపురం లోని అన్ని గ్రామ పంచాయతీ సమస్యలు, ప్రజలు పడుతున్న అనేక రకాల ఇబ్బందులు పైన అవగాహన కలిగి ఉన్నారని తెలిపారు. పుత్తా నరసింహా రెడ్డి కుమారుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిని మన అందరం ఎమ్మెల్యేగా చేసుకోవాలన్నారు. మైనారిటీ నాయకులు షరీఫ్, ఖాదర్ సాహెబ్ పాల్గొన్నారు.

దాడి నీతిమాలిన చర్య

వేంపల్లె : భారత చైతన్య యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్‌పై వైసిపి దుండగులు, రౌడీ మూకలు దాడి చేసి వాహనాలు ధ్వంసం చేయడం దుర్మార్గమని ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి సూరే నిర్మల యాదవ్ తెలిపారు. మంగళవారం వేంపల్లెలో ఆమె మాట్లాడుతూ బిసివై పార్టీ అధ్యక్షుడు రామ చంద్ర యాదవ్‌కు చెందిన వాహనాలకు నిప్పు పెట్టడం శోచనీయమ న్నారు. సిఆర్‌పిఎఫ్ వాహనాలతోపాటు 10కిపైగా వాహనాలను ధ్వంసం చేయడం నీతిమాలిన చర్యగా పేర్కొన్నారు. ప్రజాస్వామంలో ఇలాంటి దుర్ఘటనలు జరగడం అత్యంత హేమమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడైనా ప్రచారం చేసు కోవచ్చన్నారు. మంత్రి రామచంద్రారెడ్డి డబ్బు, అధికార మదంతో ప్రవర్తిస్తున్నారని విమర్శిం చారు. పుంగనూరు తాలూకా ఎర్రతివారి పల్లెలో ప్రచారం కోసం వెళ్లిన బిసివై అధ్యక్షుడిపై దాడి చేయడంతోపాటు ప్రచారం చేయకుండా అడుకున్నారని తెలిపారు. వైసిపి పాలనలో హిట్లర్ రాజ్యం సాగుతోందన్నారు. పోలీసుస్టేషన్‌లోనే బిసివై అధ్యక్షుడిపై దాడి చేస్తున్నా, వాహనాలను ధ్వంసం చేస్తున్నా పోలీ సులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసిపికి ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెబుతారని ఆమె హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ నాయకులైన ఏక్కడైనా ప్రచారం చేసుకొనే హక్కు ఉందన్నారు. ఇప్పటికైనా వైసిపి నేతలు ఇలాంటి దాడులు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

ఎన్నికల నియమాలు తప్పక పాటించాలి

పులివెందుల టౌన్ : ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ ఎన్నికల కమిషన్ సూచించిన నియమ, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఎన్నికల పరిశీలకుడు కునాల్ సిల్క్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో అసెంబ్లీ స్థానానికి పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. ఎక్కడైనా బ్యానర్స్ ప్రదర్శించాలంటే అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ భవన సముదాయాల్లో ఎన్నికలకు సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించకూడదన్నారు. రిటర్నింగ్ అధికారి వెంకటేష్, పులివెందుల డిఎస్‌పి వినోద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణారెడ్డి, అభ్యర్థులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-రాయచోటి

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ ఎన్నికల నిర్వహణపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజక వర్గాలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. నామినేషన్లకు సంబంధించి రాజంపేట పార్లమెంటులో 18 మంది అభ్యర్థులు, రాజంపేట అసెంబ్లీకి సంబంధించి 12 మంది, కోడూరు 15 మంది, రాయచోటి 15 మంది, తంబళ్లపల్లె 11మంది, పీలేరు12 మంది, మదనపల్లె 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారన్నారు. అభ్యర్థులను బేస్ చేసుకుని బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ పేపర్లు తయారు చేస్తున్నట్లు తెలిపారు. జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బరిలో ఉన్న అభ్యర్థులందరికీ ఎన్నికలకు సంబంధించిన నిబంధనలు తెలియజేశామని అన్నారు. ఇసి నుంచి జిల్లాకు ముగ్గురు ఎక్పెండిచర్ అబ్జర్వర్లు, ఇద్దరు జనరల్ అబ్జర్వర్లు, ఒక పోలీస్ అబ్జర్వర్ జిల్లాకు వచ్చారని అన్నారు. జిల్లాలో మొత్తం 1609 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని అన్ని పోలింగ్ స్టేషన్ లలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఎర్రచందనం సంపదను ఒక థీమ్‌గా తీసుకొని ప్రతి మండలంలో ఒక మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలందరూ ఓటింగ్ లో పాల్గొని ఈసారి 85 శాతం ఓట్లు పోలయ్యే విధంగా ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పార్లమెంటు పరిధిలో విభిన్న ప్రతిభావంతులతకు రెండు, మహిళలకు రెండు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 856 మంది 85 సంవత్సరాలు పైబడిన వారికి హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించామని, హోమ్ ఓటింగ్ మే 3 వ తేదీన మొదలుపెట్టి మూడు, నాలుగు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. 11న అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలు ఆపివేయడం జరుగుతుందని 11వ తేదీ నుంచి ఎటువంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని సూచించారు. 2వ తేదీ నుంచి ప్రతి నియోజకవర్గంలో బిఎల్ఒ ద్వారా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఓటర్లందరూ తప్పకుండా ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ప్రయివేట్ ఆస్పత్రులకు అనుమతి తప్పనిసరి

- డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య

ప్రయివేట్ ఆస్పత్రిలో ల్యాబ్‌ను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ కొండయ్య

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ప్రయివేటు ఆస్పత్రుల నిర్వహణకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఉండాలని డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య పేర్కొన్నారు. మంగళవారం డిపిఎంఒ డాక్టర్ రియాజ్‌బేగ్, డిఎస్ఎంఒ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డిలతో కలసి జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆస్పత్రిని తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఎపిఎపిఎం సిఇ చట్టం 2002 ప్రకారం ప్రోటోకాల్‌కు సంబంధించిన అన్ని వసతులు ఏర్పాటు చేసుకున్నట్లయితే వారు ఆస్పత్రులు నిర్వహించుకోవడానికి అనుమతి ఇస్తామని తెలిపారు. పార్కింగ్ ప్రదేశం, రోగులు వేచియుండు గది, పొల్యూషన్ సర్టిఫికెట్, బయో వేస్టేజ్ నిర్వహణ, ఫైర్ ఎన్‌ఒసి, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్, వైద్యుల, పారామేడికల్ సిబ్బంది వివరాలు వారి సరిఫికెట్లు ,మంచినీటి సౌకర్యం, ప్రమాదాల నిర్వహణ, శానిటేషన్, ఆస్పత్రిలో ఉన్న వార్డులు, పడకలు, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్ నిర్వహణ, జెనరేటర్ ఏర్పాటును పరిశీలించారు. ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో ప్రయివేటు ఆస్పత్రులు నిర్దేశించిన ప్రమాణాలు పాటించాలని లేని ఎడల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరిం చారు.

వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

ఆరోగ్య కార్యక్రమాల వివరాలను ఆన్‌లైన్‌లో తప్పకుండ నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య అన్నారు. మంగళవారం డిఎంహెచ్ఒ కార్యాలయంలో జిల్లాలోని 48 పిహెచ్‌సిలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల హెచ్ఎంఐఎస్, ఎంఎస్ నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ పిహెచ్‌సిలో వైద్యాధికారులు క్షేత్ర స్థాయిలోని కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లాకు రోజువారీ, వారపు, పక్షపు, నెలవారీ నివేదికలు పంపడంలో, ఆన్‌లైన్ చేయడంలో నిర్లక్ష్యంగా ఉండకూడదని సూచించారు. ప్రతి పిహెచ్‌సి నోడల్‌అధికారి వారి పిహెచ్‌సి రిపోర్టులు పెండింగ్ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిదేనని అన్నారు. పిడిఎంఒ డాక్టర్ రియాజ్‌బేగ్ మాట్లాడుతూ హెచ్ ఎంఐ, ఎస్ పోర్టల్, ఆర్‌సిహెచ్ పోర్టల్, ఇఎంవివిఐ అమలులో ఉన్న అన్ని పోర్టల్స్‌లో ఎప్పటికప్పుడు సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. .ప్రతి ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రేషన్ ఐడిలు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం వాతావరణము లో ఎండలు ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ, వడగాలులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని వీటికి గురికాకుండా ప్రజలు తీసు కోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు నిర్దేశించిన చోట నిల్వలు ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో డిఐఒ డాక్టర్ ఉషశ్రీ, ఎస్ఒ ఓబుల్‌రెడ్డి, డిపిఒ మునీశ్వర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి కృష్ణన్‌కుట్టి

లోపాలను సరిదిద్దడమే న్యాయ వ్యవస్థ లక్ష్యం

- జడ్జి కృష్ణన్ కుట్టి

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వంలో ఉన్న వ్యవస్థలు చేసే పొరపాట్లను సరిదిద్ది వాటిని సక్రమమైన మార్గంలో పెట్టడమే న్యాయ వ్యవస్థ పని అని రాయచోటి ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి అన్నారు. పట్టణంలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఫాతిమా బదిలీ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో రాయచోటి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణన్ కుట్టి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ అనేది ప్రధాన భూమిక పోషిస్తుందని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు చట్టబద్ధంగా వ్యవహరించకుండా ప్రజల హక్కులను హరించినప్పుడు అలాంటి సమయంలో కోర్టులు జోక్యం చేసుకుని చట్టబద్ధంగా పనిచేయడానికి న్యాయ వ్యవస్థ నిర్దేశిస్తుందని అన్నారు. ఇలాంటి ఉన్నతమైన న్యాయవ్యవస్థను మరింతగా మెరుగ్గా పనిచేయడానికి న్యాయవ్యవస్థలో భాగమైన న్యాయ వాదులు అందరూ కూడా రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో బదిలీ అనేది ప్రతి మూడు సంవత్సరాలకు సాధారణంగా జరిగేదేనని, ఎలాంటి సమస్యలు, ఆరోపణలు లేకుండా రాయచోటి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఫాతిమా బదిలీ గుంటూరుకు బదిలీ కావడం సంతోషకరమని అన్నారు. రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డయ్య మాట్లాడుతూ న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మంచి సంబంధాలు ఉన్నప్పుడే కోర్టులు మరింతగా మెరుగ్గా పనిచేస్తాయని, న్యాయవాదులు అందరూ సహకరిస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో రాయచోటి సీనియర్ సివిల్ జడ్జి ప్రసూన, లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్‌జడ్జి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుజాత, ఎపిపి జగన్మోహన్ రెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి వినోదానికి విశేష స్పందన

ప్రజాశక్తి-రాయచోటి

నైపుణ్యాల నేర్పుతోనే నవకల్పనలను సృష్టించవచ్చని జనవిజ్ఞాన వేదిక గోపాల్‌దాస్, రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్లో విద్య ముఖ్య ఉద్దేశం సంపూర్ణ వ్యక్తి వికాసం ఈ నినాదంతోనే జనవిజ్ఞాన వేదిక నిర్వహించే వేసవి వినోద రెండవరోజు నిర్వహించారు. జెవివి కోశాధికారి రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. పర్యావరణ అనుకూల చెత్తబుట్టలు, ఇంటిలో ఉపయోగపడే అలంకరణ వస్తువులను పనికిరాని చిత్తు పేపర్లతో అందంగా తయారు చేయడం ఎలాగో నేర్పించారు. పిల్లలు కొన్నింటిని సొంతంగా తయారుచేసి చూపించారు. కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, బయారెడ్డి, ప్రకాష్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

చిత్తుపేపర్లతో అలంకరణ వస్తువులు తయారు చేస్తున్న విద్యార్థులు

బార్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్

ఎంఆర్‌పి రేట్లపై నిఘా

జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ నోడల్ అధికారి చంద్రనాయక్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రభుత్వ మద్యం దుకాణాలలో మద్యం అమ్మకాల ఎంఆర్‌పి రేట్ల పై కూడా నిఘా ఉంచినట్లు అన్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్రనాయక్ పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రాజంపేట అసెంబ్లీ పరిధి లోని పుల్లంపేట, ఆరవపల్లి, నల్లతిమ్మయ్యపల్లె గ్రామంలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. అనంతరం రాజంపేటలో ఉన్న ఒక రెస్టారెంట్, బార్‌ను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తుల ను షాపుల వద్దకు ముందుగా పంపి రేట్ల ప్రకారం ఖచ్చి తంగా మద్యం విక్రయిస్తున్నారా, లేదా అని పరిశీలించినట్లు తెలిపారు. పొరుగు రాష్ట్రం నుంచి వచ్చే మద్యం నియంత్రణ కోసం జిల్లా లోని చెక్ పోస్టులతో పాటు ప్రభుత్వ మద్యం దుకాణాలు ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. సంబంధిత రిజిస్టర్ల ద్వారా నిల్వగల స్టాక్‌ను నిశి తంగా పరిశీలించామని చెప్పారు. తనిఖీల్లో ఆయన వెంట డిటి జయసింహ, ఎక్సైజ్ సబ్ - ఇన్స్ పెక్టర్ రామకృష్ణశాస్త్రి, ఎస్ఐ గాయత్రి, జిఎస్‌టి ఓ అధికారి హేమంత్ కుమార్‌తో పాటు టీంసభ్యులు సుధాకర్, విజయ్ పాల్గొన్నారు.

మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

-ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఓంప్రకాష్ బంకర్

ప్రజాశక్తి-రాయచోటి

పోలింగ్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమైనదని రాయచోటి, రాజంపేట, కోడూరు, ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఓంప్రకాష్ బంకర్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు.మంగళవారం రాయచోటి పట్టణంలోని సుధా కన్వెన్షన్ హాల్‌లో సాధారణ ఎన్నికలు–2024లో భాగంగా మైక్రో అబ్జర్వర్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఓం ప్రకాష్ బంకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమైనదని ఎన్నికల కమిషన్ సూచనలను మైక్రో అబ్జర్వర్‌లు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఏంచేయాలనే అంశంపై ఇప్పటి నుంచే స్పష్టత ఉండాలని తెలిపారు. అనంతరం జనరల్ అబ్జర్వర్ కవిత మన్నికేరి, మాటాడుతూ మైక్రో అబ్జర్వర్లు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు.మైక్రో అబ్జర్వర్ లకు శిక్షణ కార్యక్రమం అత్యంత ముఖ్యమైనదని ఎన్నికల్లో అప్రమత్తంగా మైక్రో అబ్జర్వర్లు విధులు చేపట్టాలని తెలిపారు. ఎక్స్ పెండిచర్ అబ్జర్వర్ వైభవ్ శుక్లా మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా ఉండి అభ్యర్థులు ఖర్చు చేసే డబ్బు మొత్తం వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్ లలో జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు అంకితభావంతో పని చేసి సజావుగా విధులు నిర్వహించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లకు అవసరమైన సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని మైక్రో అబ్జర్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చర్యలు

- జిల్లా పరిశీలకులు మన్నికేరి కవిత

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికల నియమావళి ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవని ఎన్నికల పరిశీలకులు కవిత మన్నికేరి హెచ్చరించారు. ఎన్నికల నియమావళిని క్షుణంగా పరిశీలించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. మంగళ వారం తహశీల్దార్ కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీవైభవ్‌శుక్లా ఎన్నికల ప్రవర్తన నియమావళి అవగాహన సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే చర్యలు తప్పవని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పార్టీ నాయకుల చిత్రాలు లేకుండా చూడాలని, స్వతంత్రులకు సంబంధించిన గుర్తులు కూడా ఉండకూడదని తెలిపారు. ఎన్ని కల నిబంధనలపై విధులు కేటాయించిన ప్రతి అధికారిపై బాధ్యత ఉంటుందని తెలిపారు. విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు.

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సూచనలు ఇస్తున్న శ్రీవైభవ్‌శుక్లా